నమస్తే తెలంగాణ
మంచిర్యాల
కుమ్రం భీం ఆసిఫాబాద్
5 | బుధవారం 12 జూన్ 2024 | MANCHERIAL KUMURAM BHEEM ASIFABAD

కేసీఆర్ ఆశీర్వాదం తీసుకున్న విజిత్‌రావు

మంచిర్యాలటౌన్, జూన్ 11: తన జన్మదినం సందర్భంగా బీఆర్ఎస్ యూత్ నాయకుడు నడిపెల్లి విజిత్‌రావు, తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావును మంగళవారం కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు. ఎర్రవెల్లిలోని ఫాంహౌస్‌కు తన కుటుంబ సభ్యులతో కలిసి వెళ్లి కేసీఆర్‌ను కలిశారు. ఈ నేపథ్యంలో ప్రస్తుత రాజకీయ స్థితిగతులపై కేసీఆర్ చర్చించారు. విజిత్‌రావు సతీమణి ఉదయశ్రీ, కుమారుడు నిర్వాన్, కూతురు వీక్ష ఉన్నారు.

కేసీఆర్‌ను కలిసి ఆశీర్వాదం తీసుకున్న విజిత్‌రావు కుటుంబ సభ్యులు

ఆంక్షలు ఎత్తివేయాలని నిరసన

జన్నారం, జూన్ 11 : కవ్వాల్ టైగర్ రిజర్వ్ ఫారెస్ట్‌లో విధించిన ఆంక్షలను వెంటనే ఎత్తివేయాలని కోరుతూ మంగళవారం మండల కేంద్రంలోని వార సంతలో పొనకల్ గ్రామానికి చెందిన సామాజికవేత్త శ్రీరాముల భూమాచారి నిరసన తెలిపారు. అటవీ అధికారులు విధించిన ఆంక్షల వల్ల ప్రజలు, వాహన దారులు ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే వాటిని ఎత్తివేసి ప్రజలకు న్యాయం చేయాలని కోరుతూ ప్లెక్సీ ప్రదర్శించారు. లేదంటే పెద్ద ఎత్తున ఉద్యమం చేపడుతామని హెచ్చరించారు. స్థానిక ప్రజలు మద్దతు తెలిపారు.

కవ్వాల్ అభయారణ్యంలో ఆంక్షలు ఎత్తివేయాలని ప్లెక్సీ ప్రదర్శిస్తున్న సామాజికవేత్త భూమాచారి

బడిని బాగు చేశారు

'బర్ల కొట్టం కాదు.. బడే' కథనానికి స్పందన
'నమస్తే తెలంగాణ'కు కృతజ్ఞతలు

● 'నమస్తే'కథనానికి స్పందన

బర్ల కొట్టం కాదు.. బడే!

దేవరకొండ మండలం గంగారం ప్రాథమిక పాఠశాలలో ఏడో తరగతి వరకు 50 మంది విద్యార్థులు ఉన్నారు. ఇక్కడ ఒక్కటే గది ఉంది. ఇటీవల కురిసిన వర్షానికి పాఠశాల పైకప్పు పెచ్చులూడి పడుతోంది. ఈ గదిలోనే విద్యార్థులు కూర్చుంటున్నారు. ఇక్కడ ఒక్కటే మరుగుదొడ్డి ఉంది. ఇది కూడా శిథిలావస్థకు చేరింది. ఇక్కడ ఒక్కటే మంచినీటి నల్లా ఉంది. ఇక్కడ ఒక్కటే వంటగది ఉంది. ఇక్కడ ఒక్కటే ఆట స్థలం ఉంది. ఇక్కడ ఒక్కటే ఆట వస్తువులు ఉన్నాయి. ఇక్కడ ఒక్కటే ఆట వస్తువులు ఉన్నాయి.

నమస్తే తెలంగాణ మెయిన్‌లో ప్రచురితమైన వార్త

పాఠశాలను శుభ్రం చేసిన పంచాయతీ సిబ్బంది

గంగాపూర్‌లోని ప్రభుత్వ పాఠశాల నిర్వహణలోపంతో అధ్వానంగా మారగా, మంగళవారం 'నమస్తే తెలంగాణ' మెయిన్‌లో 'బర్ల కొట్టం కాదు.. బడే' శీర్షికన కథనం ప్రచురితమైంది. ఇందుకు విద్యాశాఖ అధికారులు స్పందించారు. డీఈవో అశోక్‌కుమార్ ఆదేశాల మేరకు ప్రధానోపాధ్యాయుడు పెద్దలు, పంచాయతీ కార్యదర్శి అశోక్ గ్రామ పంచాయతీ సిబ్బందితో గదులు, వరండాను శుభ్రం చేయించారు. మరోసారి నిర్లక్ష్యంగా వ్యవహరించవద్దని, బడిబాట కార్యక్రమంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని విద్యాశాఖ అధికారులు సూచించినట్లు ఎంఈవో సోమయ్య తెలిపారు. కాగా, సమస్య పరిష్కారానికి కృషి చేసిన 'నమస్తే తెలంగాణ'కు విద్యార్థులు, వారి తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.

- చింతలమానేపల్లి, జూన్ 11

ఆగని ఇసుక దందా

కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలో జోరుగా అక్రమ రవాణా

● రాజకీయ నాయకుల అండదండలతో వాగులను చెరబడుతున్న మాఫియా ● నిత్యం వందలాది వాహనాల్లో పట్టణాలకు తరలింపు
● లారీ లోడుకు రూ. లక్ష ● అధికారులు దాడులు చేస్తున్నా ఫలితం శూన్యం

కుమ్రం భీం ఆసిఫాబాద్, జూన్ 11 (నమస్తే తెలంగాణ) : జిల్లాలో ఇసుక అక్రమ రవాణా జోరుగా సాగుతున్నది. యంత్రాంగం అడపా దడపా దాడులు చేస్తున్నా.. మాఫియా ఏమాత్రం బెదరకుండా యథేచ్ఛగా దందా సాగిస్తున్నది. రెబ్బెన మండలం గంగాపూర్, లక్ష్మీపూర్ వాగులతో పాటు కాగజ్‌నగర్ మండలం రస్‌పల్లి వాగు, పెద్దవాగుల నుంచి నిత్యం ఇసుక రవాణా చేస్తూ అందినకాడికి దండుకుంటున్నది. పగలు.. రాత్రీ అనే తేడాలేకుండా జేబీబీలతో వాగుల్లో తోడుతూ వందలాది ట్రాక్టర్లలో పొరుగు జిల్లాలు, పట్టణాలకు తరలించి సొమ్ము చేసుకుంటున్నది. రాజకీయ అండదండలున్న కొందరు నాయకులు ఇసుక దందానే వృత్తిగా పెట్టుకున్నారు. గతేడాది ట్రాక్టర్ ఇసుక లోడ్‌కు రూ. 1200 నుంచి రూ. 1500 వరకు ధర పలుకగా, ప్రస్తుతం రూ. 2 వేల వరకు విక్రయిస్తున్నారు. వాగుల్లో నుంచి తెచ్చి డంప్ చేసి హైదరాబాద్‌వంటి దూరప్రాంతాలకు తరలిస్తున్నారు. ఒకలారీ లోడుకు రూ. లక్ష దాకా తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. లోకల్‌గా జరిగే నిర్మాణాలకు ట్రాక్టర్లతో ఇసుక తరలిస్తున్నారు.

రెబ్బెన వద్ద డంప్ చేసిన దాదాపు 300 ట్రాక్టర్ల ఇసుకను పట్టుకున్న అధికారులు(ఫైల్)

అధికారులు దాడులు చేస్తున్నా..

టాస్క్‌ఫోర్స్, మైనింగ్ అధికారులు దాడులు చేస్తున్నప్పటికీ ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్టవేయలేకపోతున్నారు. ఇసుక తరలిస్తున్న వాహనాలను పట్టుకుంటున్నప్పటికీ ఎలాంటి ప్రయోజనం లేకుండా పోతున్నది. రాజకీయ నాయకుల అండతో తప్పించుకుంటున్నట్టు తెలుస్తున్నది. ఇటీవల రెబ్బెనలో డంప్ చేసిన సుమారు 300 ట్రాక్టర్ల ఇసుకను అధికారులు సీజ్‌చేశారు. మైనింగ్ అధికారులు నాలుగు ట్రాక్టర్లను పట్టుకున్నారు. అయినప్పటికీ వాగుల నుంచి ఇసుక అక్రమంగా తరలిస్తునే ఉన్నారు.

మాట్లాడుతున్న జడ్పీ చైర్మన్ కోనేరు కృష్ణారావు, ఎమ్మెల్యే కోవ లక్ష్మి

మన ఊరు-మనబడి
బిల్లులు వెంటనే చెల్లించాలి

● జడ్పీ చైర్మన్ కోనేరు కృష్ణారావు ● ఆసిఫాబాద్‌లో జిల్లా స్థాయి సంఘాల సమావేశం ● పాల్గొన్న ఎమ్మెల్యే కోవ లక్ష్మి

ఆసిఫాబాద్ అంబేద్కర్ చౌక్, జూన్ 11 : మన ఊరు-మనబడి పనులకు సంబంధించిన బిల్లులు వెంటనే చెల్లించాలని, లేదంటే పాఠశాలలకు తాళాలు వేయాల్సిన పరిస్థితి తలెత్తుతుందని జడ్పీ చైర్మన్ కోనేరు కృష్ణారావు హెచ్చరించారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ భవనంలో డిప్యూటీ సీఈవో లక్ష్మీనారాయణ అధ్యక్షతన నిర్వహించిన జిల్లా స్థాయి సంఘాల సమావేశానికి ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవలక్ష్మితో కలిసి పాల్గొన్నారు. పలు అంశాలపై చర్చించారు. జడ్పీ చైర్మన్ మాట్లాడుతూ మన ఊరు-మనబడి పనుల బిల్లులు పెండింగ్ ఉన్నాయని, కాంట్రాక్టర్లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వెంటనే చెల్లించాలన్నారు. జిల్లా పరీక్షల సహాయ సంచాలకుడు ఉదయ బాబు స్పందిస్తూ వాటికి సంబంధించిన బిల్లులు మంజూరు కాలేదన్నారు. జిల్లాలోని పలు రహదారులకు టెండర్లు పూర్తయి పనులు ప్రారంభం కాలేదని, ఇందుకు కారణమేమిటని జడ్పీ చైర్మన్ ప్రశ్నించారు. ఎమ్మెల్యే కోవలక్ష్మి మాట్లాడుతూ అధికారంలో లేకున్నా పదవిలో ఉన్నామని, ప్రజలు తమకు బాధ్యత అప్పగించారని, అధికారులు ప్రొటోకాల్ పాటించాల్సిన అవసరముందన్నారు. ఆసిఫాబాద్ ఆదిలాబాద్ రహదారిలో అడ కుడి కాలువ బ్రిడ్జి పైన విపరీతమైన గుంతలు పడి ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే వాటిని పూడ్చాలని సూచించారు. వర్షాకాలం ప్రారంభమవుతున్న నేపథ్యంలో కాగజ్‌నగర్‌లోని అందవెల్లి బ్రిడ్జి త్వరగా పూర్తిచేయాలని అడుగగా, పనులు చివరి దశలో ఉన్నాయని, సాధ్యమైనంత త్వరగా పూర్తి చేస్తామని ఈఈ వివరణ ఇచ్చారు. జిల్లా దవాఖానలో పనిచేస్తున్న సిబ్బందికి కాంట్రాక్టర్ వేతనాలు సరైన సమయంలో ఇవ్వడం లేదని, దానిపై చర్యలు తీసుకోవాలని జడ్పీటీసీ అరిగెల నాగేశ్వరరావు అన్నారు. ఈ సమావేశాల్లో డీఆర్డీవో సురేందర్, సీపీవో పాపయ్య, వివిధ శాఖల ఈఈలు ప్రభాకర్, గుణవంతురావ్, వెంకటపతి, జిల్లా వైద్యాధికారి తుకారం భట్, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి రమాదేవి, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి సజీవన్, బీసీ సంక్షేమ శాఖ అధికారి సత్యనారాయణ రెడ్డి, వివిధ మండలాల జడ్పీటీసీలు పాల్గొన్నారు.

ప్రభుత్వ దవాఖానను పరిశుభ్రంగా ఉంచండి

● నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సహించేది లేదు
● మంచిర్యాల జడ్పీ చైర్‌పర్సన్ భాగ్యలక్ష్మి
● స్థాయి సంఘాల సమావేశం
● పలు అంశాలపై చర్చ

హాజీపూర్, జూలై 11 : జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ దవాఖానను పరిశుభ్రంగా ఉంచాలని జడ్పీ చైర్ పర్సన్ భాగ్యలక్ష్మి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని జడ్పీ కార్యాలయంలో నిర్వహించిన స్థాయి సంఘాల సమావేశానికి జడ్పీ సీఈవో గణపతి, జడ్పీ వైస్ చైర్మన్ సత్యనారాయణతో కలిసి హాజరయ్యారు. పలు అంశాలపై చర్చించారు. లక్షెట్టిపేట జడ్పీటీసీ సభ్యుడు ముత్తె సత్తయ్య మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా పలు ప్రైవేట్ హాస్పిటల్స్‌లను వైద్యులు లేకుండా నడిపిస్తున్నారని, కొంతమంది ఆర్ఎంపీలు అనుమతులు లేకుండా హాస్పిటల్స్ ఏర్పాటు చేస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని, అధికారులు తనిఖీ చేసి అనుమతులు లేని హాస్పిటల్స్ నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలన్నారు. ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజుల దోపిడీని అరికట్టాలని, ఫీజు నియంత్రణ అమలు చేసేలా చూడాలని, కొన్ని ప్రైవేట్ సంస్థలు ఒక మతానికి చెందిన అలవాట్లను విద్యార్థులపై రుద్దుతున్నారని, అలాంటి విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని కోరారు. తాండూర్ జడ్పీటీసీ బానయ్య మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా వ్యవసాయ శాఖ అధికారుల పర్యవేక్షణలో నకిలీ విత్తనాల సరఫరా జరుగుతుందని, దీనిపై అధికారులు స్పందించని పక్షంలో త్వరలోనే ఆధారాలతో సహా బయట పెడుతానన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు గ్రామాలను దత్తత తీసుకొని పంటలు సమృద్ధిగా సాగు చేసేలా ప్రోత్సాహాన్ని అందించాలన్నారు. అనంతరం జడ్పీ చైర్‌పర్సన్ మాట్లాడుతూ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సహించేది లేదని, ప్రభుత్వ దవాఖానను పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని డీఎంహెచ్‌ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు చెందిన అధికారులు, పలువురు జడ్పీటీసీలు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న జడ్పీ చైర్‌పర్సన్ భాగ్యలక్ష్మి

లక్కీడ్రా పద్ధతిన విద్యార్థుల ఎంపిక

లక్కీడ్రా తీస్తున్న అదనపు కలెక్టర్ మోతీలాల్

నస్పూర్, జూన్ 11 : 2024-25 విద్యా సంవత్సరానికిగాను జిల్లాలోని బెస్ట్ అవైలేబుల్ పాఠశాలల్లో ప్రవేశాలకు షెడ్యూల్డ్ కులముల విద్యార్థులను లక్కీడ్రా పద్ధతిన ఎంపిక చేస్తున్నట్లు అదనపు కలెక్టర్ సభావత్ మోతీలాల్ పేర్కొన్నారు. మంగళవారం నస్పూర్‌లోని కలెక్టరేట్‌లో జిల్లా షెడ్యూల్డు కులముల అభివృద్ధి శాఖ ఉప సంచాలకుడు పోటు రవీందర్‌రెడ్డితో కలిసి విద్యార్థుల తల్లిదండ్రుల సమక్షంలో లక్కీడ్రా నిర్వహించారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ బెస్ట్ అవైలేబుల్ పాఠశాలల్లో 1,5 తరగతుల్లో ప్రవేశాల కోసం విద్యార్థులకు అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. 1వ తరగతిలో ప్రవేశం కోసం 154 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా, లక్కీడ్రా పద్ధతిన సజావుగా 92 మందిని ఎంపిక చేశామన్నారు. 5వ తరగతిలో 160 మంది దరఖాస్తు చేసుకోగా, 91 మందిని ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. విద్యార్థులు క్రమ శిక్షణ,ఏకాగ్రతతో చదువుకోవాలన్నారు. సహాయ సంక్షేమాధికారి రవీందర్, అధికారులు పాల్గొన్నారు.

చెరువుల రక్షణే లక్ష్యంగా..

● పట్టణాల్లోని చెరువుల ప్రొటెక్షన్, పునర్ వ్యవస్థీకరించడానికి సర్కారు చర్యలు
● జూలై 5లోగా సమగ్ర సమాచారం అందించాలని ఆదేశం
● ఇరిగేషన్, రెవెన్యూ, మున్సిపల్ శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచన

మంచిర్యాలలోని రాంచెరువు

మంచిర్యాలటౌన్, జూన్ 11 : పట్టణాల్లో ఉన్న చెరువులను రక్షించడంతో పాటు వాటిని పునర్‌వ్యవస్థీకరించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలకు ఉపక్రమించింది. అనేక పట్టణాల్లో చెరువుల స్థలాలు ఆక్రమణలకు గురవ్వడం, భూగర్భ జలాలు అడుగంటడంవంటి అంశాలను దృష్టిలో పెట్టుకుని చెరువుల రక్షణ (ప్రొటెక్షన్), పునర్‌వ్యవస్థీకరణ (రిజువనేషన్) పేరుతో తగిన చర్యలు చేపట్టాలని సంబంధిత శాఖల అధికారులకు సూచించింది. ఈ మేరకు మున్సిపాలిటీల కమిషనర్లతో 15 రోజుల క్రితం హైదరాబాద్‌లో వర్క్‌షాపును కూడా నిర్వహించి అవగాహన కల్పించింది. ఈ కార్యక్రమంలో భాగంగా ముఖ్యంగా పట్టణాల్లో ఉన్న చెరువులను గుర్తించి, వాటికి హద్దులు ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. దాంతోపాటే ఫుల్ ట్యాంక్ లెవెల్ (ఎఫ్‌టీఎల్), బఫర్ జోన్ స్థలం, ఇన్‌లెట్, అవుట్‌లెట్ పాయింట్లు గుర్తించాల్సి ఉంటుంది. మున్సిపల్, రెవెన్యూ, ఇరిగేషన్ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి జూలై 5వ తేదీలోగా సూక్ష్మ ప్రణాళికలను తయారు చేసి ప్రభుత్వానికి సమర్పించాల్సి ఉంటుంది. చెరువుల పరిరక్షణలో పర్యావరణ వేత్తలు, ఎన్‌జీవోలు, విద్యార్థులను భాగస్వాములను చేసి చెరువులను ఏ రకంగా అభివృద్ధి చేస్తే బాగుంటుందోనన్న అంశంపై అభిప్రాయాలు తీసుకోవాలి. చెరువుల రక్షణ, వాటి వల్ల కలిగే ప్రయోజనాల గురించి ప్రజలను చైతన్యవంతం చేసే కార్యక్రమాలను చేపట్టాలి. చెరువుల్లోకి మురుగు నీరు రాకుండా, చెత్తాచెదారం వేయకుండా తగిన చర్యలు చేపట్టాలి. సీసీ టీవీలను ఏర్పాటు చేసుకుని నిఘాను పటిష్టంచేసుకోవాలి. ప్రతి మున్సిపాలిటీలో చెరువుకు బౌండరీలుగా ఆక్వాటిక్ ప్లాంట్లనుగానీ.. వాటర్‌ప్లాంట్లనుగానీ పెంచాలి. వీటిలో లిల్లీ, హైడ్రిల్లా, లోటస్, కూన్‌టెయిల్, ఫౌంటెయిన్ గ్రాస్, ఇన్సూలిన్ ప్లాంట్, బాంబూ, వాటర్ ఐరిస్, క్యాట్‌టెయిల్, బుల్‌రష్, రీడ్స్, లావెండర్, సన్‌ఫ్లవర్, ఇండియన్ గ్రాస్, తదితర మొక్కలను చెరువుల చుట్టూ నాటి ఆహ్లాదాన్ని పంచేలా తయారు చేసుకోవాలని ప్రభుత్వం సూచించింది. మంచిర్యాల మున్సిపాలిటీలో ఆరు చెరువులు, కుంటలుండగా, వాటిని పరిరక్షించడం, హద్దులు బిగించడం, మురుగునీరు చెరువులో కలువకుండా చూడడం, ఆహ్లాదకరంగా ఉండేందుకు చర్యలు చేపట్టడంపై సర్వేచేస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ మారుతీ ప్రసాద్ తెలిపారు. ఇందులో ముఖ్యంగా రాంచెరువు, పోచమ్మ చెరువులపై ప్రత్యేక దృష్టి సారించనున్నామని, ప్రాధాన్యతా క్రమంలో అన్ని చెరువుల అభివృద్ధికి పాటుపడుతామని పేర్కొన్నారు.

రిజువనేషన్ ప్రోగ్రాం ర్యాపిడ్ సర్వేలో సేకరించాల్సిన అంశాలు

చెరువుకు ఉన్న పేరు, చెరువు ఫొటో, జీపీఎస్ లొకేషన్, అడ్రస్, లాండ్‌మార్స్, సర్వే నంబర్, చెరువులో నీరు నిల్వ ఉండే ప్రాంతం విస్తీర్ణం, ఓనర్‌షిప్ పేరు, చెరువు స్వభావం, నేచురల్‌గా ఏర్పడినిదా లేదా ఎవరైనా తవ్వించారా అనే విషయం, ఎఫ్‌టీఎల్ హద్దులు బిగింపు, ఎఫ్‌టీఎల్ వివరాలు, చెరువులో ఎంతనీరు నిల్వ ఉంటుంది, చెరువుకు చుట్టుపక్కన ఉన్న వివరాలు, చెరువులోకి నీరు ఏ రూపంలో వచ్చిచేరుతుంది, ఇన్‌లెట్స్, అవుట్‌లెట్స్ లెక్క, చెరువు నీరు ఉపయోగం ఎలా జరుగుతుంది.. తదితర వివరాలతో కలిపి మొత్తం 48 రకాల అంశాలను సర్వేఫాంలో అధికారులు పూర్తిచేయాల్సి ఉంటుంది.

పంటలు ఎండిపోయినయ్
పరిహారమివ్వండి

● గొల్లపల్లి గ్రామ రైతుల డిమాండ్
● విచారణకు వచ్చిన విద్యుత్ అధికారుల నిలదీత

నెన్నెల, జూన్11 : విద్యుత్‌శాఖ అధికారుల వల్లే తమ పంటలు ఎండిపోయాయని, తమకు తగిన పరిహారమిచ్చి న్యాయం చేయాలని గొల్లపల్లి గ్రామ రైతులు డిమాండ్ చేశారు. కరెంట్ లేక పంటలు ఎండి పోయాయని, డీడీలు చెల్లించినా కనెక్షన్‌లు ఇవ్వలేదని ఇటీవల నెన్నెల మండలం గొల్లపల్లికి చెందిన పలువురు రైతులు వరంగల్ సీఎండీని కలిసి ఫిర్యాదు చేయగా, మంగళవారం ఎస్ఈ శ్రావణ్‌కుమార్ ఆధ్వర్యంలో విచారణ చేపట్టారు. సక్రమంగా కరెంట్ రాక సుమారు 100 ఎకరాల దాకా వరి పంట ఎండి పోయిందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. కరెంట్ ఇవ్వాలని ప్రభుత్వం చెప్పినా ఎందకు నిర్లక్ష్యం చేశారంటూ అధికారులను నిలదీశారు. మూడేళ్ల క్రితం డీడీలు చెల్లించినా ఇప్పటి వరకు కనెక్షన్‌లు ఇవ్వలేదని, తమ వద్ద వేలాది రూపాయలు లంచం తీసుకున్నారని, ఫోన్ ఫే ద్వారా డబ్బులు చెల్లించామని చెప్పుకొచ్చారు. లో వోల్టేజీ సమస్య ఉందని దరఖాస్తు చేస్తే కనీసం తీసుకోలేదని తెలిపారు. దీంతో స్పందించిన ఎస్ఈ కరెంట్ సమస్యలు వెంటనే పరిష్కరిస్తామని, వ్యవసాయానికి కనెక్షన్‌లు ఇస్తామని వారికి హామీ ఇచ్చారు. ఆయన వెంట డీఈ రాజన్న, ఏడీఈ రాంచందర్, టెక్నికల్ ఏడీఈ తిరుపతి, సబ్ ఇంజినీర్ సుధేష్ణ, రైతులు ఏగోలపు శ్రీనివాస్, సాగర్‌గౌడ్, విగ్నేస్, తిరుపతి, రాజేశ్, మెండె రావులయ్య ఉన్నారు.

గొల్లపల్లిలో విచారణ చేపడుతున్న అధికారులు

గదిలో సురక్షితంగా ఉన్న చుక్కల దుప్పి

చుక్కల దుప్పిని కాపాడిన యువకుడు

ఆసిఫాబాద్ అంబేద్కర్‌చౌక్, జూన్ 11 : మాణిక్‌గూడ ప్రాంతంలోని ప్రముఖ వ్యాపారి ఫయాజ్‌కు చెందిన ఫామ్‌హౌస్‌లోకి మంగళవారం ఉదయం చుక్కల దుప్పిని కుక్కలు తరుముకుంటూవచ్చాయి. ఆ సమయంలో అక్కడే ఉన్న ఫయాజ్ చిన్న కుమారుడు రహమాన్ కుక్కల బారి నుంచి దానిని రక్షించి అటవీ అధికారులకు అప్పగించారు. అటవీ అధికారులు దానికి ప్రథమ చికిత్స చేసి తిరిగి అడవిలో వదిలిపెట్టారు. ఆసిఫాబాద్ రేంజ్ అధికారి అప్పలకొండ మాట్లాడుతూ వన్యప్రాణులను రక్షించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. చుక్కల దుప్పిని కాపాడిన రహమాన్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ రేంజ్ అధికారి యోగేశ్ సిబ్బంది పాల్గొన్నారు.

● జన్మదిన శుభాకాంక్షలు
● పొలిటికల్
● స్వదేశాగమనం
● లీగల్ ప్రకటనలు
● క్లాసిఫైడ్స్
● పదవీ విరమణ
● ప్రారంభోత్సవం
● శ్రద్ధాంజలి
● సినిమా
● వివాహ మహోత్సవం
● షష్టిపూర్తి మహోత్సవం
మరియు
● అన్ని శుభకార్యాలు

నమస్తే తెలంగాణ
మన రాష్ట్రం.. మన పత్రిక..
నమస్తే తెలంగాణ దినపత్రికలో ప్రకటనల కోసం సంప్రదించండి..
ప్రకటనల విభాగం...
సెల్: 9182 777 571
మంచిర్యాల జిల్లా : 9182 777 676
కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా : 9182 777 679